batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

22 నవంబర్ 2026
ఆదివారం

తాజా వార్తల సద్దిమూట

కన్నుల పండుగల గిరి ప్రదక్షిణ

- గోవిందా.... నామ నామస్మరణతో మార్మోగిన లింబాద్రి గుట్ట 2 లో
- భక్తి శ్రద్ధలతో వెంట నడిచిన భక్తజనం

నింబచల లక్ష్మీనృసింహస్వామి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం లింబాద్రిగుట్టపై అర్చకులు గిరిప్రదక్షిణ కార్యక్రమంను కన్నుల పండుగల నిర్వహించారు.

– భీమ్ గల్, బతుకమ్మ



ఘనంగా స్వామి గరుడ సేవ

తెరపైకి బడారాంమర్

భూముల వివాదం..!

కౌలు రైతుల ఆందోళనతో మరోసారి రచ్చ

ఇటీవల భూముల సర్వేను అడ్డుకున్న రైతులు

తాజాగా కోవెల భూముల్లో ఈవీ ఎలక్ట్రికల్ స్టేషన్ ఏర్పాటుకు కసరత్తు

భూములను దేవాదాయ శాఖకు ఇచ్చే ప్రసక్తే లేదని ఆందోళనకు దిగిన కౌలురైతులు

2

బడ్డా రాం మట్
ప్రధాన ద్వారం

వందల ఏళ్ళ చరిత్ర కలిగిన బడారాంమర్ (బడారాంమందిర్) మరోసారి తెరపైకి వచ్చింది. నిజామాబాద్ నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఆలయానికి దాదాపు 170 ఎకరాల భూములున్నాయి. సారంగాపూర్, బోర్గాం, న్యాల్ కల్ రోడ్డులలో ఈ భూములున్నట్లు దస్తావేజులు చెబుతున్నాయి. గత వంద సంవత్సరాలకు పైగా సంబంధిత భూములకు రైతులకు కౌలుకు ఇచ్చారు.

– నిజామాబాద్, బతుకమ్మ



భూములను సర్వే చేస్తున్న అధికారులు

కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కువైంది

పిసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



సీఎం రేవంత్ రెడ్డిపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన వాఖ్యాలపై పై పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ లో పార్టీలో ప్రజా స్వామ్యం ఎక్కువైందన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మీడియాతో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టిలో అంతర్గతంగా రాజగోపాల్ రెడ్డి, అనిరుద్ రెడ్డి లు చేసిన వ్యాఖ్యలను ఏ.ఐ.సీసీ పరిశీలన చేస్తుంది అన్నారు.దానిపై పార్టి క్రమ శిక్షణ సంఘం చర్యల అంశం పై ఏ.ఐ. సి.సి స్పందిస్తుంది అని తెలిపారు.

– నిజామాబాద్, బతుకమ్మ

అమరుల కుటుంబాలతో

రాజకీయాలు దురదృష్టకరం..!

పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి

అమరవీరుల కుటుంబాలను రాజకీయాల కు వాడుకోవడం దుర్మార్గం. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ లు తెలంగాణ ను రాజకీయాల కు వాడుతున్నారు అని రుజువైందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు.

– నిజామాబాద్, బతుకమ్మ



2 లో

చౌటపల్లి పీహెచ్‌సీ డిప్యూటేషన్లు రద్దు చేయాలి



- పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ 2
- డీఎంహెచ్ఓకు ఆదేశించిన కలెక్టర్

తెరపైకి బడారాంమర్ భూముల వివాదం..!



ధర్నా చేపట్టిన రైతులు

అయితే కౌలు చెల్లింపులు, కౌలు నిర్ణయం రెండు దశాబ్దాల క్రితం వరకు బడారాంమర్ పీఠాధిపతులే చూసేవారు. అయితే సంబంధిత భూములు కబ్జాలకు గురి కావడం, అక్రమ నిర్మాణాలు వెలియడం, రిజిస్ట్రేషన్లు జరుగడంతో ఈ వివాదం కాస్తా కోర్టుకు చేరి మఠాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకువచ్చారు. ఇటీవల సంబంధిత భూములను దేవాదాయ శాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేశారు. ఆనాడు కౌలురైతులు సర్వేలను అడ్డుకున్నారు. దేవాదాయ శాఖ మాత్రం కౌలులో ఉన్న రైతులు కౌలు చెల్లించడం లేదని ఆరోపణలు చేస్తోంది. తాజాగా న్యాల్ కల్ రోడ్డులోని బడారాంమందిర్ భూముల్లో ఆర్టీసీకి సంబంధించిన ఎలక్ట్రిసిటీ బస్సులను చార్జింగ్ స్టేషన్ నిర్మాణానికి ప్రణాళికలు వేయడాన్ని రైతులు తప్పపడుతున్నారు. రైతులకు సంబంధించిన కౌలు భూములను ఆర్టీసీకి ఇవ్వొద్దని ఆందోళనకు దిగారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గురువు అయిన సమర్థరామదాసు పేరు మీద వెలిసిన బడారాంమఠ్ కు సంబంధించిన ఆస్తులు తెలంగాణ, మహారాష్ట్రలో కొకొల్లాలు. దాదాపు రెండు రాష్ట్రాల్లో 480 ఎకరాల మాన్యం ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దాదాపు దశాబ్దాలుగా సంబంధిత రాంమందిర్ పర్యవేక్షణ అంతా స్వామిజి మఠ పెద్దలకే ఉండేది. ఇటీవల కాలంలో రాంమందిర్ దేవాదాయ శాఖ పరిధిలోకి తెచ్చారు. ఎందుకంటే దేవుడు మాన్యాన్ని పీఠాధిపతులే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే వివాదం తెరపైకి రావడమే కారణం. ఈ విషయంలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో బడారాంమందిర్ ను మఠ పెద్దల నుంచి దేవాదాయ శాఖ పరిధికి తీసుకువచ్చారు. ఇంతవరకు బాగున్నప్పటికీ ఇటీవల కాలంలో సంబంధిత భూముల కౌలతలు చేస్తుండడం వివాదానికి దారితీసింది. మహారాష్ట్ర మొదలుకుని తెలంగాణలోనూ సంబంధిత భూముల లెక్కలను బహిర్గతం చేసే పనిలో దేవాదాయ శాఖ పడింది. ప్రధానంగా రెవెన్యూ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సంయుక్తంగా చేపడుతున్న సర్వేలో దేవాలయ భూములు అన్యక్రాంతం అయిన విషయం వాస్తవమేనని, అక్రమ నిర్మాణాలు, రిజిస్ట్రేషన్లు, అమ్మకాలు, కౌలు ఎగవేత విషయాలు వెలుగులోకి వచ్చాయి.దశాబ్దాల కాలంగా కౌలు చేస్తున్న రైతులు ఇప్పుడు భూములను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి కొత్త కౌలు నిర్ణయంతో పాటు వాటికి సరిహద్దులను గుర్తించే పని చేపట్టడం ఏమాత్రం కొందరికి ఇష్టం లేకుండా ఉంది. ఎందుకంటే పేరుకు కౌలు తీసుకున్నట్లుగా రికార్డులు చెబుతుండగా కొందరు వాటిని బహిరంగ మార్కెట్లో అమ్మారనే ఆరోపణలున్నాయి. అందుకు ప్రత్యక్ష ఉదాహరణగా వర్ని రోడ్డులోని ఒకప్పటి బి.కిషన్ లాల్ ఇండస్ట్రీకి కేటాయించిన భూమి వివాదం కోర్టులో ఉండగానే ఒక్క అంగుళం మిగిల్చకుండా అమ్మేశారు. అందులో ఇప్పుడు అన్నీ నిర్మాణాలు జరిగిపోయాయి. కేసులు ఉండగానే కొనుగోలు, అమ్మకాలు జరుగుతుండడం అదే పరిస్థితి ఇతర భూములపై పడింది. సంబంధిత భూములను నమ్ముకున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, దేవుని మాన్యం భూములను సొంత భూములుగా పేర్కొంటూ దందాలు చేసిన వారు మాత్రం తిరిగి దేవాలయానికి అప్పగించేందుకు ఇష్టపడడం లేదు. పేరుకు కోట్ల రూపాయల భూములున్నప్పటికీ బడారాంమర్, సారంగాపూర్ హనుమాన్ మందిరం, గోశాలలు నిర్వాహణ సరిగ్గా లేని పరిస్థితి ఉంది. ఇప్పటికే దేవాలయ పరిరక్షణ కోసం నడుం బిగించిన కొన్ని సంఘాలు దేవుని మాన్యాన్ని కాపాడాలని ఆందోళనకు సిద్ధమయ్యాయి. తాజాగా ప్రభుత్వం దేవాదాయ శాఖ తరపున భూముల స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించడం నచ్చని కొందరు ఆందోళనకు పిలుపునివ్వడం చర్చనీయాంశంగా మారింది.

అమరుల కుటుంబాలతో రాజకీయాలు దురదృష్టకరం..!

శనివారం పార్టీ జిల్లా కా ర్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ... రేవంత్ ఏనాడు కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన లేదు, రేవంత్ రెడ్డి ఎన్నడూ కూడా జై తెలంగాణ అనలేదు అన్నారు. కేసీఆర్ ప్రాణమిత్రుడు ఉత్తమ్ కుమార్ ను గెలిపించేందుకు అమరుడు శ్రీకాంతాచారి తల్లి కి హుజుర్ నగర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు అని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ ను గెలిపించేందుకు ఆనాడు శంకరమ్మ ను బలి చేశారు అని, కవిత ఓడిపోతే ఎమ్మెల్సీ ఇచ్చిన కేసీఆర్ శంకరమ్మ కు ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ పాలన లో కాళేశ్వరం డిజైన్ లో లోపాలు ఉంటే తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రిపేర్ చేయడంలో విఫలమైంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సునామీ సృష్టిస్తుంది అని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ బి ఆర్ ఎస్ లు కొట్టుకుపోతాయి ,అమిత్ షా చెప్పినట్లు బీజేపీ రుచి తెలంగాణకు చూపిస్తాం అన్నారు. కేటీఆర్ గర్జన సభలు కాదు తొందరపాటు చర్య అని ఎంపీ అర్వింద్ అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉంటుంద ని, తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

బిజేపి చీఫ్ నితిన్ నబిన్ పర్యటన రద్దు... డిసెంబర్ లో జిల్లాకు అమిత్ షా

భారతీయ జనతా పార్టీ చీఫ్ నితిన్ నబిన్ ఈ నెల 23 నాటి నిజామాబాద్ పర్యటన రద్దయిందని ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో ఒక్కటే రోజు కార్యక్రమాల వలన ఇబ్బందుల కారణంగా నిజామాబాద్ లో నితిన్ నబిన్ రావడం కుదరడం లేదన్నారు. ఆయన కరీం నగర్ లో పర్యటిస్తారని తెలిపారు. డిసెంబర్ మాసంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన ఉంటుంద ని బిజేపి నేత సునీల్ బన్సాల్ ఖరారు చేశారన్నారు.

కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కువైంది

సరైన సమయంలో నిర్ణయం ఉంటుంది అన్నారు. మాజీ మంత్రి కొండా సురేఖ విషయంలో మొదటి సారి చర్యలు తీసుకోలేదు. రెండు మూడు సార్లు పరిశీలించి ఏ. ఐ.సీసీ చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. ఏపీ జల దోపిడి ఆరోపణల పై టిపీసీసీ చీఫ్ మాట్లాడుతూ నీటి వాటా విషయంలో ఒక్క బొట్టు ను వదులుకోము, నీటి జలాల పై రాజీ పడే ప్రసక్తే లేదు, తెలంగాణ ప్రజలకు నమ్మక ద్రోహం చేసే అవసరం లేదు అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాందిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రేసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణల పై మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు.ఫార్ములా ఈ కారు రేసు, కాళేశ్వరం దోపిడి, భూ కుంభ కోణాల కు పాల్పడి అడ్డంగా దొరికిన అవినీతి పరుల మాట్లాడేది అన్నారు. ధీల్లికి మూటలు పంపాల్సిన అవసరం లేదు, రాహుల్ గాంధీ సంపన్నుల కుటుంబం లో పుట్టారు అని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ పై విమర్శలు చేసే ముందు ఒక సారి ఆయన త్యాగం తెలుసుకో అని కేటీఆర్ కు హితువు పలికారు. అతిత్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి, బోబ్బిలి రామకృష్ణ, శేఖర్ గౌడ్, పంచరెడ్డి చరణ్ తదితరులు పాల్గోన్నారు.

కన్నుల పండుగల గిరి ప్రదక్షిణ



ఇందులో భాగంగా ఆలయ ధర్మకర్త నంభి పార్థసారథి ఆధ్వర్యంలో ఉదయం గర్భాలయంలో నిత్య పూజను నిర్వహించి, కొండాపై విష్ణువు, తులసిలకు కళ్యాణంను ఘనంగా జరిపించారు.ఉదయం, సాయంత్రం హోమం నిర్వహించి బలిప్రధాన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆయుధమైన శ్రీచక్ర స్వాములకు ప్రత్యేక పూజాలను నిర్వహించి, శ్రీచక్ర స్వాములను పల్లకిలో ఉంచి గిరి ప్రదిక్షిణ గావించారు. ఈ సందర్భంగా వందలాదిగా భక్తులు గోవింద... గోవిందా నామ స్మరణ చేస్తూ గిరి ప్రధానక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సావాల్లో భాగంగా ఉత్సవ యోగ సంరక్షణ కోసం నిర్వహించే ఈ స్వామి కొండ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల అభీష్టాలు నెరవేరుతాయాన్ని స్థానికులు ప్రగాఢ విశ్వాసం. గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తుల గోవింద నామ స్మరణ లింబాద్రి కొండ మారుమరోగింది. గిరిప్రదక్షిణ అనంతరం శ్రీలక్ష్మీనృసింహస్వాముల ఉత్సవమూర్తులను గరుడ వాహనం పై ప్రతిష్టించి సీతానగర పురవీధుల గుండా మంగళ వాయిద్యాలు, మంగళహారతులతో ఘనంగా ఊరేగింపు నిర్వహించి స్వామి వారికి గరుడ వాహన సేవ కార్యక్రమంను నిర్వహించారు





చౌట్‌పల్లి పీహెచ్‌సీ

డిప్యూటేషన్లు రద్దు చేయాలి





కమ్మర్ పల్లి, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా శివారులోని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్లను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డీఎంహెచ్ వో రాజశ్రీని ఆదేశించారు. శనివారం కమ్మర్‌పల్లి మండలం చౌట్ పల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, పీ.హెచ్.సీ నిర్వహణ తీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. స్టాఫ్ నర్సు, ఫిసిపర్ మినహా ఇతర వైద్యులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కలెక్టర్ వారి గురించి ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్, మరికొందరు సిబ్బంది డిప్యూటేషన్ పై ఇతర చోట్ల పని చేస్తున్నారని చెప్పడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ కి ఫోన్ చేసి రౌండ్ ది క్లాక్ పీ.హెచ్.సీలో వైద్యులు, సిబ్బంది లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే డిప్యూటేషన్ లను రద్దు చేయాలని ఆదేశించారు. పీ.హెచ్.సీ లోని రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్,, జనరల్ వార్డులు, ఫార్మసీ, ల్యాబ్, వ్యాక్సినేషన్ గది తదితర విభాగాలను సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందులను నిల్వ ఉంచే డ్రగ్ స్టోర్ రూం అస్తవ్యస్తంగా ఉండడం పట్ల స్టాఫ్ నర్సును మందలించారు. మధుమేహం, మలేరియా, డెంగీ వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి స్టాఫ్ నర్సును ప్రశ్నిస్తూ సమాధానాలు రాబట్టారు. కొన్ని రకాల ఔషధాల కాల పరిమితి ముగియనున్నట్లు గమనించిన కలెక్టర్, తక్షణమే ఇండెంట్ పంపించి అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. శీతలీకరణలో ఉంచాల్సిన ఔషధాలను ఫ్రిడ్జ్ లలోనే భద్రపరచాలని అన్నారు. గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్ లు క్రమం తప్పకుండా నిర్వహించాలని, హై రిస్క్ కేసులను ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయాలని, ఈ.డీ.డీ క్యాలెండర్ ను పక్కాగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని సూచించారు. తాను మళ్లీ ఆకస్మిక తనిఖీకి వస్తానని, పరిస్థితిలో మార్పు కనిపించకపోతే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు.

నిజామాబాద్‌లో ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ భద్రత

20 పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 29న నిర్వహించనున్న ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించనున్నారు. నిజామాబాద్ నగరంలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సీఆర్‌పీసీ) అమలు చేయనున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడాన్ని నిషేధించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షా కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను మూసివేయాలని సంబంధిత యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలోని ఎస్.ఆర్. జూనియర్ కాలేజీలు, సి.ఎస్.ఐ డిగ్రీ, జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ పాలిటెక్నిక్, నారాయణ జూనియర్ కాలేజ్, ఉమెన్స్ కాలేజ్, రవి హైస్కూల్, ఎస్.ఎఫ్.ఎస్ హైస్కూల్, నారాయణ హైస్కూల్, నిర్మల హృదయ హైస్కూల్, నిర్మల హృదయ జూనియర్ కాలేజ్, వాసు హైస్కూల్, వసుధ హైస్కూల్, గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ, కేర్ డిగ్రీ కాలేజ్, ఆదర్శ హిందీ మహావిద్యాలయ జూనియర్ కాలేజ్, ఎస్.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజ్, నలంద డిగ్రీ కాలేజ్ తదితర ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకుని ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆకాంక్షించారు. అభ్యర్థులందరికీ “ఆల్ ది బెస్ట్” తెలిపారు.

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును నిశితంగా పరిశీలించాలి





ఆలిండియా సర్వీసెస్ అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గనిర్దేశం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఆలిండియా సర్వీసెస్ అధికారులు తమ శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిశితంగా పరిశీలన జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. 14 మందితో కూడిన ఆలిండియా సర్వీసెస్ అధికారులు శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం శనివారం నిజామాబాద్ జిల్లాకు చేరుకున్నారు. ఈ నెల 21 నుండి 28 వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరుపనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయంలో వారు కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అలోక్ సింగ్, లోకేష్ మనోహర్ పాటిల్, మనిష్ పరిహార్, ప్రవీణ్ కుమార్, సచిన్ గోయెల్, శివం, రోమేల్ బిజల్వాన్, అభిషేక్ పరిహార్, దీపక్ శర్మ, నిహాల్ చంద్, పూజా మీనా, శుభం శుభ్, వికాస్ యాదవ్, నిధి కరన్వాల్ లను జిల్లా పాలనాధికారి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. వీరిని రెండు బృందాలుగా విభజిస్తూ, ఒక్కో బృందానికి ఒక్కో గ్రామాన్ని క్షేత్రస్థాయి పరిశీలన కోసం కేటాయించారు. ఆర్మూర్ డివిజన్ లోని అంకాపూర్ కు ఒక బృందాన్ని, బోధన్ డివిజన్ లోని భూలక్ష్మిక్యాంపు నకు మరో బృందాన్ని కేటాయించారు. క్షేత్రస్థాయి సందర్శనకు బయలుదేరి వెళ్ళడానికి ముందు కలెక్టర్ ఇలా త్రిపాఠితో భేటీ అయ్యారు. వారికి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. నిజామాబాద్ ప్రధానంగా వ్యవసాయాధారిత జిల్లా అయినందున సాగు రంగంపై ఆధారపడి 70 శాతం మంది జీవనాలు వెల్లదీస్తున్నారని వివరించారు. జిల్లాలో భారీ నీటి పారుదల ప్రాజెక్టు అయిన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంలో ఎంతో కీలకంగా నిలుస్తోందని, అవకాశం మేరకు ఈ ప్రాజెక్టును సందర్శించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించాలని, భూ వివాదాల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమాన్ని, ప్రజల జీవన స్థితిగతులను గమనించాలని అన్నారు. అన్ని అంశాలను నిశితంగా పరిశీలన జరిపి ఆకళింపు చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఇంచార్జి డీపీఓ నాగరాజు, సీ.పీ.ఓ రతన్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, ఆర్మూర్, బోధన్ తహసిల్దార్లు సత్యనారాయణ, విట్టల్ తదితరులు ఉన్నారు.

ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే తమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 544 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. కాలూరు--ఖానాపూర్‌లో 145, గూపన్‌పల్లిలో 59, మాధవ్‌నగర్‌లో 61, బోర్గాం (పి)లో 87, సారంగాపూర్‌లో 143, ముబారక్‌నగర్‌లో 49 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్తగా అర్హులకు పింఛన్లు మంజూరు చేసిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని





తెలిపారు. గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారం కారణంగా కొన్ని పథకాల అమలులో ఆలస్యం జరుగుతున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హత ఉండి ఇప్పటివరకు పింఛన్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రానున్న రోజుల్లో దశలవారీగా అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఉపాధ్యాయులు సర్దుబాటు చేసి త్వరగా ఆర్డర్ జారీ చేయాలి

టీపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులను 1వ జీవో నెంబర్ 25 లోని నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి త్వరగా ఆర్డర్లు జారీ చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిఈవోను కలిసి వినిత పత్రం అందజేశారు. 2008 డీఎస్సీ కాంట్రాక్టు పద్ధతిన నియమింప ఉపాధ్యాయులకు మార్చి వరకు రెగ్యులర్ గా వేతనాలు చెల్లించే విధంగా చూడాలని, గత ఐదు నెలలుగా వేతనాలు రాక ఇబ్బంది పడుతున్న స్కావెంజర్లకు వేతనాలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. డీఈవో కి వినతి పత్రం అందజేసిన వారిలో కామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు లోకేశ్వరరావు తదితరులున్నారు.



నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి

పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆకుల అరుణ డిమాండ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని ప్రగతీ శీల మహిళ సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నాచౌక్ లో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని నిరసన తెలియజేశారు. ఈ సం దర్భంగా పివోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల అరుణ , భార తిలు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోవడం వల్ల మహిళా కార్మికులు చాలా నష్టపోతున్నారనీ, అలాగే ప్రజ లు నష్టపోతున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్నవారికి ప్రతి నెల 6 కిలోలకు బదులుగా ప్రతి ఒక్కరికి 10 కిలోల బియ్యం ఇచ్చి తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కొంతమంది దళారులు బియ్యాన్ని ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నగర అధ్యక్షులు లక్ష్మి, పిఓడబ్ల్యూ నగర కార్యదర్శి సంజన నగర నాయకులు మాషాల్కర్ సురేఖ, రేఖ,బదార బేగం, సునీత, రాజమణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

వితంతు పింఛన్ కోసం లంచం

ఏసీబీ కి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



వెబ్ డెస్క్, బతుకమ్మ :భర్త చనిపోవడం తో వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న మహిళను డబ్బుల కోసం వేదిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఏసీబీ కి చిక్కారు. ఈ సంఘటన శనివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లక్ష్మపూర్ పంచాయతీ సెక్రటరీ లావు ద్యా చవాన్ లాల్ వితంతు పింఛన్ ఇవ్వడానికి రూ. 10 వేల లంచం తీసుకుం టాండగా అవినీతి నిరోధక శాఖధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఏసీబీ కోర్ట్ ముందు హాజరు పరుచగా నాయస్థానం అతనికి రిమాండ్ తరలించింది.

లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల ప్రొసిడింగ్‌లు పంపిణీ చేసిన సర్పంచ్



ఏర్గట్ల, బతుకమ్మ : ఏర్గట్ల మండలములోని గుమ్మిర్యాల్ గ్రామంలో నూతన చేయూత పెన్షన్ల 46మంజూరు కాగా లబ్ధిదారులకు ప్రోసీడింగ్ కాపీలను సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్ శనివారం గ్రామ పంచాయతీ లో అందించారు.. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులం దరికీ అందేలా మా పాలక వర్గం పని చేస్తోందని అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగ ఎదురుచూస్తున్న మాకు చేయూత పెన్షన్లు రావడం సంతోషంగా ఉందని ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి గారికి మంత్రి సీతక్క కు నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణ, కరోబార్ మారుతి, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శివరాజ్ అకాల మరణం

కార్మిక వర్గానికి తీరనిలోటు



నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్ అకాల మరణం కార్మిక వర్గానికి తీరని లోటని ఐఎఫ్టియూ జిల్లా సహాయ కార్యదర్శి దుడ్డు గంగాధర్ అన్నారు. శనివారం దుడ్డు గంగాధర్ విలేకరులతో మాట్లాడుతూ శివరాజ్ ప్రభుత్వ ఆసుపత్రిలో హార్ట్ ఎటాక్ తో మరణించడం కార్మిక వర్గానికి లోటుని ఆయన అన్నారు. కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి అని, దోపిడి పీడన లేని సమ సమాజాన్ని సాధించేందుకు కృషి చేయాలని, ఆయన ఆశయాలను లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్క కార్మికుడు కృషి చేయాలని కోరారు. వారి కుటుంబానికి ప్రగడ సంతాపాన్ని సానుభూతి తెలియజేస్తూ ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఆయనకు ఆయనకు విప్లవ జోహార్ అర్పిస్తుందన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నగర మేయర్ కూరగాయల ఉమారాణి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా మానసిక వికాసంతో పాటు పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సులభమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతరెడ్డి రాజారెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పుస్తక ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



ఇందూర్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గత అనేక సంవత్సరాల నుండి మోటార్ కార్మికులు డిమాండ్ చేస్తున్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ పట్టించుకోవడంలేదని తెలంగాణ ప్రగతిశీల వెజిటేబుల్.ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం .శివకుమార్ అన్నారు. నగరంలో అర్సపల్లి రైతు కూలీ సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల వెజిటేబుల్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు అక్లక్ అధ్యక్షతన వెజిటేబుల్ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ఎం . శివకుమార్. మాట్లాడుతూ మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే వరకు తెలంగాణలోని మోటార్ కార్మికులు సంఘటితమై ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు భూమన్న. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఇమ్రాన్, అమిత్, షబ్బీర్,బాబా,శివ, జాబర్, సోను, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రన్న సంతాప సభను విజయవంతం చేయండి

ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఈనెల 22న మోపాల్ మండల కేంద్రంలో నిర్వహించే రైతు ఉద్యమ నాయకుడు,ప్రజల మనిషి అమరుడు అగ్గు ఎర్రన్న సంతాప సభను విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు సంఘ కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య కోరారు. సంతాప సభకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, నగర కార్యదర్శి నీలం సాయిబాబా, నుడా చైర్మన్ కేశవేణు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, సహాయ కార్యదర్శి చిన్నయ్య, జిల్లా నాయకులు గంగాధర్,పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్,పి వై ఎల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పడిగెల చెరువులో అక్రమంగా కట్టడాల కూల్చివేత

బందోబస్తు మధ్య బఫర్ జోన్‌లో నిర్మాణాల కూల్చివేత





నందిపేట్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రం పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో పడిగే ల చెరువు ఆక్రమణలపై యంత్రాంగం కొరడాఝుళిపించింది. శనివారం ఉదయం చెరువు శిఖం భూములు అక్రమానికి గురైనట్లు గురించి పోలీసులుభారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. పడిగెల చెరువు శిఖం భూములు ఆక్రమణలపై నందిపేట్రామ ప్రజల ఫిర్యాదు మేరకు ట్రైనీ కలెక్టర్ సురేష్ పాలూరి ఆధ్వర్యంలో బఫర్ జోన్లోని భూమిని గుర్తించి మార్కింగ్ చేసిన విషయం తెలిసిందే. బఫర్ జోన్ పరిధిలోకిచొచ్చుకొచ్చిన ఆక్రమణల జెసిబి ల సహాయం తో కూల్చివేత ప్రారంభించారు శాంతి భద్రతల దృశ్యా పటిష్ట పోలీస్ బందోబస్తీఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కోందరు ఇదివరకు న్యాయస్థానం నుంచి ఆశ్రయించి స్టే పోందారు. కానీ దీనిపై జిల్లా అధికార యంత్రాంగం రెవెన్యూ,నీటిపారుదల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్టేను సవాల్ చేసే యోచనలో ఉన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సిఐటియు రాష్ట్ర నాయకులు రమేష్ పిలుపు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : డిసెంబర్ 1, 2 ,3, తేదీలలో సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా ఆక్కుపై ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో లక్షలాది మంది కార్మిక వర్గం పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర నాయకులు రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం సిఐటియు కార్యాలయంలో జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే పద్ధతుల్లో చట్టాలను మార్చడం జరిగిందని, దీని మూలంగా పెట్టుబడుదారులకు ప్రజా సంపదను దోచిపెట్టడానికి ఉపయోగపడుతుందని, కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు జరగవని పనిగంటలను పెంచడంతో పాటు, కనీస వేతనాలు తగ్గించటం, పోరాడే హక్కులను తొలగించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ కార్మికులకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని మార్చి బడ్జెట్లో కోతలు విధించటం జరిగిందని, దీని మూలంగా గ్రామీణ పేదలకు ఉపాధి దెబ్బతింటుందని, విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకురావడంతో పాటు రైతాంగ హక్కులను కాలరాస్తున్నారు అని, అందువల్ల కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు రాబోయే కాలంలో జరిగే ఉద్యమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని, తమ హక్కుల కోసం పోరాటంలో కార్మిక వర్గం అందరూ ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జంగం గంగాధర్ జంగం గంగాధర్, నన్నే సాబ్ ,మోహన్, చంద్రకళ, సుకన్య, గోదావరి, లక్ష్మి, మంగాదేవి, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌ల ఫోరమ్ ఇంచార్జ్‌గా రేపల్లి సాయిప్రసాద్ ఎన్నిక ...



రుద్రూర్, బతుకమ్మ : బాన్సువాడ నియోజకవర్గ ఉపసర్పంచ్‌ల ఫోరమ్ ఇంచార్జ్‌గా రుద్రూర్ మండలం అంబం (ఆర్) గ్రామ ఉపసర్పంచ్ రేపల్లి సాయిప్రసాద్ నియమితులయ్యారు. ?ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈ అరుదైన, కీలక బాధ్యతను అప్పగించిన ఉపసర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్, రాష్ట్ర సెక్రెటరీ సురేష్ గౌడ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మహేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ఉపసర్పంచులందరినీ కలుపుకొని, గ్రామాల అభివృద్ధికి, ఉపసర్పంచ్‌ల హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు.

చేయూత' పెన్షన్ల ప్రొసీడింగ్ పంపిణీ చేసిన మేయర్



ఇందూర్, బతుకమ్మ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పెన్షన్ల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేశ్ పంపిణీ చేశారు. నగరంలోని కసాబ్ గల్లీలోని ఆరెకటిక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ఉమారాణి హాజరై మాట్లాడుతూ సమాజంలోని పేద, బలహీన వర్గాల ఆర్థిక భద్రతకు, వారి సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలా లు నేరుగా అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, మంజూరైన చేయూత పెన్షన్లు వితంతువులు, దివ్యాంగులు నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని తెలి పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరెకటిక సంఘం పెద్దలు, డివిజన్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అపర భగీరథుడు ఎమ్మెల్యే మదన్ మోహన్

గ్రామీణ తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి రూ.2.78 కోట్ల నిధులు మంజూరు

ఎల్లారెడ్డి, బతుకమ్మ : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపాలనే సంక ల్పంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రా మాల్లో పర్యటించిన సందర్భాల్లో, ప్రజలు వ్యక్తిగతంగా కలిసి తమ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిం చాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల విజ్ఞప్తిని తన సొంత బాధ్యతగా భావించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తాగునీటి సమస్యల పరిష్కారం కోసం రూ.2.78 కోట్ల నిధులు మంజూరు చేయిం చడంలో కీలక కృషి చేశారు. ఈ నిధులతో మూడు మండలాల పరిధిలోని 73 గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి అవస రమైన పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు అందించడం ప్రాథమిక అవసరమే కాకుండా, ప్రతి కుటుంబానికి సంబంధించిన ముఖ్యమైన అంశమని పేర్కొ న్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేశానని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, వారి సమస్యలకు పరి ష్కారం చూపడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టం చేశారు.ప్రజల అవసరమే ప్రాధాన్యతగా.. ఇచ్చిన మాటే నిబద్ధతగా.. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ముందుకు సాగుతున్నారు.

ఎయిడ్స్ నియంత్రణలో నిజామాబాద్ జిల్లాకు సురక్షిత్ గుర్తింపు అభినందనీయం

హెచ్ఐవి నియంత్రణలో 95-95-95 లక్ష్యాల సాధన దిశగా మెరుగైన పనితీరు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో హెచ్ఐవి / ఎయిడ్స్ నిర్ధారణ నియంత్రణ నివారణ కార్యక్రమాల అమలులో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డాప్యూ సిబ్బంది, కనబరిచిన పనితీరు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనలో గణనీయమైన ప్రగతి కనబరిచి నిజామాబాద్ జిల్లా సురక్షిత కేటగిరిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ నరేష్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి రాజశ్రీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఐ డి ఓ సి లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నాకో ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మాన్ సమరోహ్ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సురక్షితగిరికి నిజామాబాద్ జిల్లా ఎంపికవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సురక్షిత గుర్తింపు జిల్లా యంత్రాంగం వైద్యానికి శాఖ ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు సిబ్బంది ఐ సి టి సి, ఏ ఆర్ టి పి ఎస్ సి కేంద్రాలు స్వచ్ఛంద సేవా సంస్థలు సంబంధిత సిబ్బంది సమిష్టి కృషి సమన్వయంతో సాధ్యమైందని తెలిపారు. ఇంతటితో సంతృప్తి చెందకుండా ఇదే స్ఫూర్తితో హెచ్ఐవి నిర్ధారణ, నివారణ ,విస్తృత స్థాయిలో పరీక్షలు,



సకాలంలో చికిత్స అందించడం, హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి నిరంతర వైద్య సేవలు కల్పించడం వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రజలను అవగాహన పెంపొందిస్తూ ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నరేష్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ, అడిషనల్ డైరెక్టర్ ఫనీ రేఖ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ భార్గవి, ఏఆర్టి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డిపిఎం సుధాకర్, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఓ నవీన్ , సిపిఓ మోహిజ్ ,వై ఆర్ జి సుధాకర్ , సహయోగి సమత, స్నేహ సొసైటీ శివ, సిఎస్ఐ కోఆర్డినేటర్ అఖిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక వివాహాలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ మొదటి మేయర్ ధర్మపురి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలను నిర్వహించారు. నగరంలోని ప్రగతినగర్ లో ఉచితంగా పేద జంటలకు సంజయ్ వివాహాలు జరిపించారు. నగరంలోని పేద కుటుంబాలకు చెందిన కులాలకు, మతాలకు అతీతంగా 9 జంటలకు వివాహాల క్రతువును నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్



మాట్లాడుతూ తన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా గత 20 సంవత్సరాలుగా దాదాపు 250కి పైగా జంటలకు ఉచిత వివాహాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అప్పటి పీసీసీ చీఫ్, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ ఆశయాల మేరకు తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో గుర్తుండిపోవాలని సామూహిక ఉచిత



వివాహాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం జరిగిన సామూహిక ఉచిత వివాహ వేడుకలకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జంటలను ఆశీర్వదించారు. సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, సీనియర్ నాయకులు మానాల మోహన్ రెడ్డి, కౌశపు శరత్, బలరాం, వేణురాజ్, కులాచారి వెంకటేష్, అపర్ణ, పుప్పాల విజయ తదితరులున్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి..



ప్రభుత్వ జీసీ ఎస్సీ ఎస్టి మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ...

భిక్కనూరు సొసైటీ చైర్మన్ రాజబాబు గౌడ్ ప్రమాణస్వీకారానికి హాజరు

భిక్కనూరు ,బతుకమ్మ :భిక్కనూరు సొసైటీ పరిధిలోని రైతులకు మెరుగైన సేవలు అందించాలని నూతన పాలకవర్గం సభ్యులకు ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. శనివారం భిక్కనూరు సొసైటీ చైర్మన్ గా రాజబాబు గౌడ్ తో పాటుగా 12 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సకాలంలో అందేలా ప్రాజాబాలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు.అదేవిధంగా విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం



చేస్తున్నామని, ప్రతి గ్రామానికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్,సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, సొసైటీ చైర్మన్లు సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నంద రమేష్, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, అంకం రాజు,వివిధ సహకార సంఘాల చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తీర్మాన్ పల్లిలో రోడ్డులో మరుగుదొడ్ల నిర్మాణం పట్టించుకోని పాలకులు...

ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో ఎస్సీ వార్డులో రోడ్డులో మరుగుదొడ్లు నిర్మాణం చేసి రోడ్డును కబ్జా చేస్తున్న పాలకులు కానీ అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని అదే గ్రామానికి చెందిన తెడ్డు పుష్పలత ఆరోపించారు, ఈ మేరకు ఇందల్వాయి తాసిల్దార్ బాలయ్యకు, ఎంపీడీవో అనంతరావుకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఎస్సీ వార్డులో అక్రమంగా రోడ్డులో తెడ్డు అబ్బయ్య, తెడ్డు పెద్దబ్బాయి, తెడ్డు మహేందర్, అక్రమంగా రోడ్డు కబ్జా చేయడానికి పూనుకుంటూ ముందు జాగ్రత్తగా రోడ్డుపై మరుగుదొడ్లు నిర్మించుకొని వాడుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే సర్పంచ్ చర్యలు తీసుకొని రోడ్డును క్లియర్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు, దీనిపై మండలంలో వివిధ శాఖలకు చెందిన అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకున్న నాధుడే లేదని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, దీనిపై పంచాయతీ కార్యదర్శి తో పాటు ఎంపీడీవో అనంతరావుకు సైతం సమాచారం ఇచ్చిన కనీస స్పందన లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కల్పించుకొని రోడ్డును



కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెడ్డు పుష్పలత కోరారు, ఈ మేరకు పంచాయతీ సిబ్బంది సైతం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు,

నూతన పింఛన్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేత



ఏర్గట్ల,బతుకమ్మ: మండలం గుమ్మిర్యాల్ గ్రామంలో నూతనంగా మంజూరు అయిన చేయూత పెన్షన్ల 46 మంది పింఛన్ లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్,చేతుల మీదుగా ప్రొసిడింగ్ పత్రాలను శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఇట్టి సందర్భంలో సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో ప్రభుత్వ పథకాలు రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందేలా గ్రామ పంచాయతీ పాలకవర్గం పనిచేయడం జరుగుతుందని అన్నారు. అలాగే పింఛన్ లబ్ధిదారులు ఎంతో సంతోషంతో మాట్లాడుతూ మేము ఎన్నో ఏండ్లుగా పింఛన్ల కొరకు ఎదురుచూస్తున్న మాకు ప్రజా ప్రభుత్వంలో చేయూత పెన్షన్లు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇట్టి పింఛన్లు రావడానికి కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి,సీఎం రేవంత్ రెడ్డికి, ఇంచార్జ్ మంత్రి సీతక్కకు, గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్ కు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,పంచాయతీ వార్డు సభ్యులు,కోబార్ మారుతి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో యువకుడి మృతి..



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలంలోని లింగంపల్లి శివారులో గల పొలంలో కరెంట్ షాక్ కు గురై ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..భవానీపేట్ గ్రామానికి చెందిన సాయికిరణ్ (22) ఉదయం లింగంపల్లి శివారులోని పొలంలో మందు పిచికారీ చేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో కాలువ వద్ద విద్యుత్ తీగ తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్.

బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ పట్టణ అభివృద్ధికి ఇంటి పన్నుల చెల్లింపులు కీలకమని, ప్రతి ఇంటి యజమాని సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ కోరారు.పట్టణంలో శనివారం నిర్వహించిన ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమంలో కమిషనర్ గోపు గంగాధర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ఇంటి పన్నుల చెల్లింపుపై పలు సూచనలు చేశారు.పట్టణంలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఇంటి పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఎంతో ముఖ్యమని కమిషనర్ తెలిపారు. ప్రజలు నిర్ణీత గడువులోగా తమ ఇంటి పన్నులను చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఇప్పటికే ఇంటి పన్నుల బకాయిలు ఉన్నవారు వాటిని వెంటనే చెల్లించి పురపాలక సంఘానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ భీమా నమోదును పరిశీలించిన ఎంపీడీఓ



భీమ్ గల్, బతుకమ్మ మండలంలోని పురాణపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భీమ్ గల్ మండలంలో పురాణపేట గ్రామంలో మొట్టమొదటగా ప్రారంభించి దరఖాస్తుల నమోదు, ఎన్రోల్మెంట్ ప్రక్రియను చేపట్టడం జరిగింద న్నారు. దరఖాస్తుదారులు జీవిత బీమా ప్రక్రియకు వచ్చేటప్పుడు వారి వారి రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ వివరణతో ఎవరికైతే బీమా పొందాలనుకునే వ్యక్తి వివరాలు వ్యక్తిగతంగా నమోదు చేయాలని, అదేవిధంగా నామిని సంబంధించిన వివరాలు కూడా అందజే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమ దేవేందర్ గౌడ్ , సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్, కార్యదర్శులు అంజయ్యరమ్య కంప్యూటర్ ఆపరేటర్లు హరీష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

పెన్షన్ పాజిటింగ్ కాపీల పంపిణి



భీమ్ గల్, బతుకమ్మ :భీమ్ గల్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డ్ లో శనివారం నూతన పెన్షన్ పాజిటింగ్ కాపీల పంపిణి కార్యక్రమంను చేపట్టారు. ప్రజా ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసిన పెన్షన్ కు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ బొదిరే నాగమణి స్వామి అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల తరపున, మండల కాంగ్రెస్ తరపున చైర్మన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. గజనంద్, వైస్ చైర్మన్ జె జె లత నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

పురుగుల మందు పిచికారీ చేసిన పంట తిని అస్వస్థతకు గురైన కృష్ణ జింక

సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన సర్పంచ్, స్థానికులు

మద్నూర్ పశువైద్యశాలలో చికిత్స అనంతరం అటవీ శాఖకు అప్పగింత



బతుకమ్మ మద్నూర్ :పురుగుల మందు పిచికారీ చేసిన పంటను తిని అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఓ కృష్ణ జింకను గ్రామ సర్పంచ్, స్థానికులు కలిసి సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం గోజేగావ్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గోజేగావ్ గ్రామ శివారులోని లేండివాగు ప్రాంతంలో ఉన్న పంట పొలాల్లోకి ఒక కృష్ణ జింక మేత కోసం వచ్చింది. అక్కడ పురుగుల మందు స్ప్రే చేసిన పంటను తిన్న ఆ జింక, అనంతరం పక్కనే ఉన్న లేండివాగులో నీరు తాగింది. విష ప్రభావం వల్ల తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలో అక్కడే కుప్పకూలిపోయింది.దీనిని గమనించిన గోజేగావ్ సర్పంచ్ మారుతి రాథోడ్ మరియుస్థానికుడు మాధవరావు వెంటనే స్పందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అస్వస్థతకు గురైన జింకను మద్నూర్ పశువైద్య ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోని జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ మజీద్ మరియు పశువైద్య సిబ్బంది జింకకు తక్షణమే మెరుగైన వైద్య చికిత్స అందించారు.వైద్యుల చికిత్సతో జింక కోలుకుని సాధారణ స్థితికి చేరుకుంది. అనంతరం తదుపరి సంరక్షణ నిమిత్తం ఆ కృష్ణ జింకను అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. మూగజీవి ప్రాణాలను కాపాడటంలో మానవత్వం చాటుకున్న సర్పంచ్ మారుతి రాథోడ్, మాధవరావులతో పాటు సకాలంలో చికిత్స అందించిన పశు వైద్య సిబ్బందిని గ్రామస్తులు, జంతు ప్రేమికులు అభినందించారు.

మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతాం..

బిఎన్‌హెచ్‌ఆర్‌పీఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సదానంద్





ఇందల్వాయి ,బతుకమ్మ : మానవ హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు చట్టబద్ధంగా కల్పించిన హక్కులను చేరవేసేందుకు నిరంతరం కృషి చేస్తామని నిజామాబాద్ జిల్లా ఎన్‌హెచ్‌ఆర్‌పీఎఫ్ కార్యదర్శి డాక్టర్ సదానంద్ తెలిపారు.ఎన్‌హెచ్‌ఆర్‌పీఎఫ్ జాతీయ సమావేశం ఏర్పాట్లలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి సమావేశం నిర్వహించేందుకు డైనమిక్ లీడర్స్ శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలానికి చెందిన డాక్టర్ సదానంద్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు.అనంతరం డాక్టర్ సదానంద్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వపరంగా లభించాల్సిన అన్ని రకాల హక్కులను తెలియజేస్తూ, మానవ హక్కుల విలువలను ప్రభుత్వానికి వివరించి, చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ముందుండి పోరాడుతామని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైనమిక్ లీడర్స్ భాస్కర్ రాజు, సాయిబాబా, నవీన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

402 కిలోల గంజాయి ధ్వంసం

83 గంజాయి మొక్కలు దహనం

286 గ్రాముల అల్ప్రాజోలం

40 గ్రాముల క్లోరోహైడ్రేట్ కాల్చివేత





కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎన్డీపీఎస్ యాక్టు కింద 9 కేసులలో సీజ్ చేసిన నిషేధిత మత్తు పదార్థాలను ధ్వంసం చేయడం లేదా దహనం చేయడం జరిగిందని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో నమోదైన కేసులకు సంబంధించి సీజ్ చేసిన 402 కిలోల ఎండు గంజాయి, 83 గంజాయి మొక్కలు, 286 గ్రాముల అల్ప్రాజోలం, 40 గ్రాముల క్లోరోహైడ్రేట్ ను నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లిలో గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ లో కాల్చి దహనం చేసినట్లు ఎస్పీ తెలిపారు. చట్టపరిధిలో శాస్త్రీయ పద్ధతిలో నిషేధిత మత్తుపదార్థాలను నిర్వీర్యం చేసినట్లు జిల్లా ఎస్పీ, డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ చైర్మన్ రాజేష్ చంద్ర వెల్లడించారు. ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారమే నిషేధిత మత్తు పదార్థాల దహనం, నిర్వీర్యం కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వినియోగంపై పోలీసు శాఖ నిఘా నిరంతరం కొనసాగుతుందన్నారు. మత్తు పదార్థాలు కనిపిస్తే 112కు లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.నర్సింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, డీసీఆర్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హిత చింతక్ అభియాన్‌లో ప్రతి హిందువు భాగస్వామి కావాలి



ఇందూర్, బతుకమ్మ : నవంబర్ 22 నుంచి డిసెంబర్ 6 వరకు దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు,హిందూ చైతన్యమే భారత సంక్షేమం, భారత సంక్షేమమే విశ్వ కళ్యాణమని విశ్వ హిందూ పరిషత్ ఇందూర్ అధ్యక్షులు దినేష్ ఠాకూర్ అన్నారు. ఇందూర్ జిల్లా విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో హిత చింతక్ అభియాన్-2026పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ ఠాకూర్ మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 22 నుంచి డిసెంబర్ 6 వరకు హిత చింతక్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మూడుసంవత్సరాలకు ఒకసారి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. 1964లో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ఆవిర్భవించిన విశ్వ హిందూ పరిషత్ హిందూ సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, దేవాలయాల రక్షణ, అంటరానితనం నిర్మూలన, సామాజిక సమరసతతో పాటు విద్య, వైద్య రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. 15 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కేవలం రూ. 20 సభ్యత్వ రుసుముతో హిత చింతకులుగా చేరవచ్చని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత, సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ అభియాన్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, గోరక్ష కృషి సంపర్క ప్రముఖ్ దాత్రిక రమేష్, జిల్లా సేవా ప్రముఖ్ రామ్ చటర్జి,నగర కార్యదర్శి బాసోల్లా నీకేష్, అల్లాడి శ్రీధర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జరుపుకున్న స్వయం పాలన దినోత్సవ వేడుకలు



ఏర్గట్ల:బతుకమ్మ; తడపాకల పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తరగతి గదుల్లో పాఠాలు బోధించడం విద్యార్థులకు క్రమశిక్షణను నేర్పించడం పాఠశాల పరిపాలనా బాధ్యతలను నిర్వహించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు.ఈ కార్యక్రమం ద్వార విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాయుత ప్రవర్తన ఆత్మవిశ్వాసం సమయ పాలన పరిపాలనా నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జావీద్ ఉపాధ్యాయులు సుధాకర్,గంగాధర్, రాములు, రవి,చక్రపాణి, నవీన్,కృష్ణప్రసాద్, విజయ, స్వప్న,భూపతి,దేవానంద్ గౌడ్,ఆనంద్,పాల్గొన్నారు. గ్రామ ప్రజలు స్కూల్ విద్యార్థులను అభినందించారు

మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిని కలిసిన రుద్రూర్ గౌడ సంఘం సభ్యులు..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన గౌడ సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా గెలుపొందిన మీసాల గోవింద గౌడ్, కార్యవర్గ సభ్యులు శ్రీధర్ గౌడ్, రుద్రూర్ గ్రామ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు పత్తి రాము ఆధ్వర్యంలో శనివారం గౌడ సంఘం సభ్యులు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మీసాల గోవింద గౌడ్ మాట్లాడుతూ..గౌడ సంఘం అభివృద్ధి కోసం బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అందించిన సహాయ సహకారాలు ఎనలేనివి అని కొనియాడారు. వారికి గౌడ సంఘం తరపున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గౌడ సంఘానికి వారి అండదండలు ఎల్లప్పుడూ ఉండాలని పోచారం భాస్కర్ రెడ్డిని కోరారు. సంఘం బలంగా ఉండాలంటే పెద్దల ఆశీర్వాదం, నాయకుల అండదండలు అవసరం అని అవి మీ ద్వారా మాకు ఎప్పుడూ ఉండాలి అని పోచారం భాస్కర్ రెడ్డిని కోరారు. పోచారం భాస్కర్ రెడ్డిని కలిసిన వారిలో కన్నె రవి, గౌడ సంఘం సభ్యులు జై శంకర్ గౌడ్, రాజా గౌడ్, బాలరాజు గౌడ్, రామా గౌడ్, గౌడ సంఘం సభ్యులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు







అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు.

తరచూ నకిలీ విత్తనాల కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్ట్ అమలు.

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల, బతుకమ్మ :రైతులను నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువుల బారి నుంచి రక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నకిలీ విత్తనాల విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు. తరచూ నకిలీ విత్తనాల కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. శనివారం పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్సులు, నిల్వలు, బిల్లులు, రసీదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాలపై నిరంతరం నిఘా ఉంచి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నాణ్యతపై అనుమానం ఉన్నా, ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా పురుగుమందులు విక్రయిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భూ సర్వే పనులను పర్యవేక్షించిన ఆర్డీవో, తహసీల్దార్



మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండలంలోని వల్లాబాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ సర్వే పనులను ఆర్డీవో రాజేంద్ర కుమార్ భ,తహసీల్దార్ శేఖర్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. గ్రామంలోని సర్వే నంబర్ లో కొనసాగుతున్న భూ కొలతల ప్రక్రియను వారు పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సర్వేయర్లకు, రెవెన్యూ సిబ్బంది జిపిఓ సుజన్ ఆదేశాలు జారీ చేశారు. భూ యజమానుల సమక్షంలోనే హద్దులను నిర్ణయించాలని సూచించారు. సర్వే సమయంలో రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరు గ్రామాల సరిహద్దులను పకడ్బందీగా సర్వే నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఓ సుజన్ , జీవన్, సర్వేయర్ రంజిత్, లైసెన్సుడు సర్వేయర్ వంశీ అధికారులు రైతులు పాల్గొన్నారు

దేశం కోసం, ధర్మం కోసం నినాదంతో కాషాయ దళంలోకి యువత చేరిక



భీమ్ గల్, బతుకమ్మ :"దేశం కోసం, ధర్మం కోసం అనే ఉన్నత ఆశయంతో నేడు యువత పార్టీలో స్వచ్ఛందంగా చేరడం ఎంతో సంతోషకరమనిబీజేపీ కానిస్టెన్సీ ఇంచార్జ్ డాక్టర్. మల్లికార్జున్ రెడ్డి అన్నారు. శివసరి ఫణీంద్ర , డాక్టర్ శ్రీకాంత్ రమావత్ , శివసరి అజేంద్రలు తమ అనుచరులతో ఎం. పి అరవింద్, డాక్టర్. మల్లికార్జున్ రెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీలోకి చేరారు. వారికి ఎం. పి అరవింద్ పార్టీ కండ్వాను కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి యువ విద్యావంతులు పార్టీలోకి రావడం వల్ల బాల్కొండ నియోజకవర్గంలో, ముఖ్యంగా భీమ్ గల్ ప్రాంతంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . రాబోయే రోజుల్లో ప్రతి బూత్ స్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతాం" అని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ దార్శనిక పాలన, నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు.
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిద్ధాంతాలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వానికి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అవిశ్రాంత కృషికి ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గంలో యువత పెద్ద ఎత్తున కాషాయ కండువా కప్పుకుంటున్నారని అన్నారు . ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన విద్యావంతులు, వైద్యులు, సామాజిక కార్యకర్తలు, చురుకైన యువ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారన్నారు.బొషవేణి అర్జున్ ,ఆలూరి సాయి కృష్ణ రెడ్డి ,గాదెపల్లి సుధాకర్ ,భోస్లే కమలాకర్ ,నల్లకుంట్ల నందకిషోర్ ,సాయి కృష్ణ గుప్తా,శివసరి లింబాద్రి ,జంగిటి శ్రీనివాస్ ,అభిరామ్ , శశి, సురేష్ లు పార్టీలో చేరినట్లు ఆయన వెల్లడించారు. దేశంలో స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, ముద్రా యోజన, డిజిటల్ ఇండియా వంటి పథకాల ద్వారా యువత కేవలం ఉద్యోగార్థులుగానే కాకుండా, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. మోడీ అవినీతి రహిత పాలన, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అమలవుతున్న కేంద్ర పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని, దీనికి ఆకర్షితులై నేడు యువత స్వచ్ఛందంగా బీజేపీ వైపు నడుస్తోందని తెలిపారు.

నిజామాబాద్ జిల్లా అభివృద్ధిలో ఎంపీ ధర్మపురి అరవింద్ ముద్ర:

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ గారు జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని నాయకులు స్పష్టం చేశారు: ఈ చేరికల కార్యక్రమంలో భీమ్ గల్ టౌన్ ప్రెసిడెంట్ కనికరం మధు, సీనియర్ నాయకులు సంజయ్, మండల, పట్టణ కమిటీ పదాధికారులు, బూత్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో హిత చింతక్ అభియాన్ ప్రచార ప్రతుల విడుదల



ఏర్గట్ల, బతుకమ్మ: విశ్వహిందూ పరిషత్ ఏర్గట్ల మండల ప్రఖండ ఆధ్వర్యంలో హిత చింతక్ అభియాన్ సభ్యత్వ నమోదుకు సంబంధించిన ప్రచార ప్రతులను శనివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా హిత చింతక్ అభియాన్ ముఖ్య ఉద్దేశాలు,విశ్వహిందూ పరిషత్ ఆశయాలు, హిందూ సమాజ ఐకృత, ధర్మ పరిరక్షణ,భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలను వివరించారు.హిందూ సమాజంలో ధార్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు ప్రతి ఒక్కరినీ సంఘటితం చేయడమే ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు ద్వారా ప్రతి ఒక్కరూ విశ్వహిందూ పరిషత్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి సంప్రదాయాల కొనసాగింపునకు ప్రతి హిందువు బాధ్యతగా భావించి హిత చింతక్ అభియాన్‌లో సభ్యత్వం నమోదు చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

యవ్వన కాలం చాలా విలువైంది

మోర్తాడ్ బతుకమ్మ : యవ్వన కాలం చాలా విలువైందని సునీల్ సింగరే అన్నారు. యుక్త వయసులో బాలబాలికల శరీరంలో వచ్చే మార్పులను గురించి వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఆయిస్టార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా షీలా రెడ్డి ప్రోత్సాహంతో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- సుంకెట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ అధ్యక్షతన హార్ డేస్ . . . హిస్ చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా.. ప్రోగ్రాం ఆర్గనైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ఉప సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ప్రవంతి, వీడీసీ అధ్యక్షులు సాయి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అడుగుల మధ్య బరువు సమన్వయం.. ఆరోగ్యానికి ప్రధానం

థాయ్ చీ... అడుగుల్లో ఆరోగ్యం!

అడుగు ముందుకు వేయడం అన్నది పసితనంలోనే నేర్చుకుంటాం. కాని, ఆ అడుగులో ఒంటి బరువును ఎలా మోయాలి? పాదం నేలను ఎలా తాకాలి? శ్వాసకు, కదలికలకు మధ్య ఎలాంటి సమన్వయం ఉండాలి?... లాంటి చిన్న చిన్న అంశాలే ఒక సాధారణ నడకను ఆరోగ్య సాధనంగా మారుస్తాయి. ఈ విషయాన్నే చెబుతుంది థాయ్ చీ వాకింగ్. ఇందులో అడుగుల మధ్య బరువును సమన్వయం చేసుకోవడం ప్రధానం. దీనివల్ల బరువు, కీళ్ల నొప్పులు తగ్గడంతో పాటు ఒత్తిడి అదుపు చేయడంలాంటి ఎన్నో మానసికపరమైన లాభాలూ ఉన్నాయట. అందుకే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఈ రకమైన నడక మీద ఆసక్తి పెరుగుతున్నది.
థాయ్ చీ మూలాలు చైనా సంప్రదాయ యుద్ధ కళల్లో ఉన్నాయి. నెమ్మదైన శరీర కదలికలు, నియంత్రిత శ్వాస, ఏకాగ్రతతో కూడిన ఈ సాధన తర్వాతి కాలంలో క్రమంగా ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే వ్యాయామంగా ప్రాచుర్యం పొందింది. సాధారణ నడకలో అడుగుల వేగం దూరం ప్రధానం కాగా థాయ్ చీలో ప్రతి అడుగు వెనక ఉన్న కదలికల నియంత్రణ కీలకం.

ఎలా చేస్తారు?!

ఈ వాకింగ్‌లో శరీరాన్ని నిటారుగా ఉంచి, భుజాలు వదులుగా ఉంచాలి. మోకాళ్లను స్వల్పంగా వంచి ఒక కాలుపై శరీర బరువును నిలిపి, మరో పాదాన్ని నెమ్మదిగా ముందుకు తీసుకెళ్లాలి. ముందుగా మడమ నేలను తాకాలి. ఆ తర్వాత పాదం మొత్తం నేలపై ఆనాలి. శరీర బరువును ఒక్కసారిగా కాకుండా క్రమంగా ముందుకు మార్చాలి. ఇదే ప్రక్రియను మరో కాలుతో కొనసాగించాలి. ఈ సమయంలో చేతుల కదలికలు సహజంగా ఉండాలి. శ్వాసను బలవంతంగా నియంత్రించకుండా సహజంగా సాగనివ్వాలి. పాదం నేలను తాకే తీరు నుంచి శరీరం బరువు మారే విధానం వరకు ప్రతి అంశాన్నీ గమనించడమే ఈ సాధనలో ప్రత్యేకత. అలా సాగుతూ చేతులు కాళ్లని వివిధ భంగిమల్లో ఉంచుతారిందులో.

సమతుల్యతే ప్రధానం

మనిషి నడకలో సమతుల్యత ఎంతో కీలకం.



ముఖ్యంగా వయసు పెరిగేకొద్దీ కండరాల బలం, కదలికలపై నియంత్రణ తగ్గే అవకాశం ఉంటుంది. థాయ్‌చీ వాకింగ్‌లో ఒక్కో కాలుపై బరువును నిలిపి, నెమ్మదిగా మరో కాలుకు మార్చడం వల్ల కాళ్లు, చీల మండలం, పాదాల కండరాలు చురుగ్గా పనిచేస్తాయి. శరీర స్థిరత్వం, కదలికల సమన్వయాన్ని మెరుగు పరచుకోవడానికి ఇది తోడ్పడుతుంది. వృద్ధుల్లో థాయ్‌చీ సాధన సమతుల్యాన్ని పెంచి, పడిపోయే ప్రమాదాన్ని తగ్గించడంలో సాయ పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.